








'కొక్కొరోకో!' ఉషస్సు రాకకు స్వాగతం చెప్పింది కుక్కుట ధ్వని.

ఇష్టదేవతా స్మరణ చేసుకొంటూ పక్క దిగాడు జగన్నాథం. అతడు నా అన్నవారెవ్వరూలేని ఒంటరి. ఏ ఊరివాడో, ఎక్కడినుండి వచ్చాడో గాని దాదాపు ఏడేళ్లు కావస్తూంది, అతడా వీరన్నపాలెం చేరుకొని. అంతకాలం ఆ ఊరిలో స్థిరంగా ఉండటం అతనికే ఆశ్చర్యం కలిగిస్తూ ఉంటుంది. అప్పుడప్పుడు మనస్సును ప్రశ్నిస్తూంటాడుకూడా, 'నువ్వీ ఊరిలో ఇంతకాలం ఉండటానికి కారణమేమిటి?' అని. ఒకటి ఊరిలోని ప్రశాంతత. రెండు గుండాలచెరువు. మూడ వది . . . మూడవది . . అతని హృదయం చెప్పటానికి సంశయిస్తూంది.

గుండాలచెరువు ఆ ఊరి ఉత్తర సరిహద్దు. పంటల వేళ్లేగాని, మామూలు దినాలలో దాని వేపెవరూ తేరి చూడరు. కాని జగన్నాథాని కది ప్రాతఃస్నానానికి కలిగించిన సౌకర్యం మరే ఊరిలోని సరస్సూ కలిగించ లేదంటే అతిశయోక్తి లేదు.

ఇదంతా విని జగన్నాథం మూడుకాళ్ల ముదుసలి అని అనుకొంటే మీదే తప్పు. అతడు పదహారుఅణాల ఎడుమవాడు. అయినా వివాహం అంటే విముఖత చూపించేవాడు. 'గతజీవితంలో ఎన్ని తుపాను దెబ్బలు తిన్నాడో అట్టి నిర్ణయం చేసుకోడానికి!' అనుకొంటారు ఆ గ్రామ ప్రజలంతా.

తను ఆ ఊరిలో స్థిరత్వం పొందడానికి రెండవ కారణమయిన గుండాలచెరువుకు చెంబు చేతపుచ్చుకొని బయలుదేరాడు జగన్నాథం. తీరాన నిలబడి చుట్టూ కలయజూసి, 'ఈ ప్రశాంతతే నన్నీ ఊరికి కట్టివేసింది' అనుకొన్నాడు. అతని మనస్సు నిర్ణయాన్ని తీవ్రంగా ప్రతిఘటించింది, 'కాదు. అదొక్కటే కాదు, మరొక బలవత్తరమయిన కారణం ఉన్నది' అంటూ. జగన్నాథం దానిని గట్టిగా కసిరి చెరువులోనికి దిగాడు.

ఆ సరస్సు మధ్యలో చాలాసేపటినుంచి తేలుతున్న ఒక మృతకళేబరం అప్పటికిగాని జగన్నాథం దృష్టిని ఆకర్షించలేదు. అతడు దానిని చూచి భయంతో కొయ్యబారి పోయాడు.

'గ్రామస్థుల ఉపేక్షకు, తన అపేక్షకు కారణ మయిన ఈ సరస్సు, ఆ వ్యథిత మానవుణ్ణి పొట్టన పెట్టుకొని, కప్పను మింగిన పాములా ఎంత నిశ్చలంగా ఉంది!' అని ఆశ్చర్యపోతూ దగ్గరలోని … ఇంటికి



బయుల్దేరాడు ఆ వార్త చెప్పటానికి.

'వీరాయి గుండెలు తీసిన బంటు. ఈ అనాథప్రేత సంస్కారానికి అతనే తగినవాడు' అనుకొన్నాడు.

విషయం విన్న వీరాయి విస్మయంతో, గూడెంలోని బృగంలో గుండాలచెరువు చేరుకొన్నాడు.

అందరూ కలిసి ఆ కళేబరాన్ని తీరానికి చేర్చి వెయ్యమన్నారు. వీరాయి పరిశీలనగా దాని వంక చూసి, "బాబూ! ఇతడు మీరనుకొన్నట్లు, వ్యథిత హృదయుడూ, అనాథుడూ కాదు. సర్కారువారిని గడగడలాడించిన గంగన్నపాలెం కరణం ఇంటి దోపిడీ కేసులో పట్టుబడి, శిక్ష అనుభవించి, వారం రోజుల క్రితమే విడుదలయిన గజదొంగ. పేరేదో తెలియదు కాని, ఇతన్ని ఈ చుట్టుపట్ల ఎరగనివారు అరుదు. ఏదో ప్రమాదంవల్ల సంభవించిన మరణమేగాని, స్వచ్ఛంద మరణం కాదు" అన్నాడు.

మరికొన్ని క్షణాలలో పాలెం ప్రజలంతా గుండాల చెరువు చుట్టుముట్టారు. ఎల్లప్పుడూ ప్రశాంతంగా ఉండే చెరువు ఆనాడు తీర్థయాత్రా స్థలంగా కలకలలాడుతూంది.

చెరువు గట్టునే కొలువు తీర్చి ఎవరికి తోచిన విధంగా వారు, ఈ విషయమై చర్చించుకొంటున్నారు. జగన్నాథం కూడా చర్చల్లో పాల్గొన్నాడు.

అంతలో గోలు గోలున గుండెలు బాదుకొంటూ అక్కడికి వచ్చింది సీత.

జగన్నాథం విస్మయంతో ఆమె వంక చూశాడు. 'సీత ఆ ఊరిలోకల్లా నీతి నిజాయితీలతో బ్రతికే సర్వాయి భార్య. ఈ గజదొంగ చనిపోతే ఆమె దుఃఖించటం దేనికి?' అనుకొన్నాడు.

ఆ విషయాన్నే అడిగాడు జగన్నాథం. దానితో అందరి దృష్టులూ సీతపై ప్రసరించాయి.

సీత ఎక్కిళ్ళ మధ్యనే చెప్పింది, "ఆడు...ఆడు నిన్న సాయంత్రంనుండి కనబడటం లేదండి" అని.

సీత భాషలో ఆడు అంటే సర్వాయి అని అర్థం.

"ఏదన్నా పని ఉండి రాలేదేమో!" జగన్నాథం సముదాయించాడు.

"లేదు బాబూ! ఆడికీ, నాకూ పనేమిటి?"

"మీరిద్దరూ ఏదన్నా జగడమాడుకొన్నారా?"

"లేదు బాబూ! మొన్న సాయంత్రం పనుండి సందూకు పెట్టె తెరిస్తే అందులో మూడువందల రూపాయలు కనబడ్డాయి. ఆడికింత డబ్బు ఎక్కడిదా అని ఆశ్చర్యపోయి, వస్తే అడగచ్చులే అని ఏభై రూపాయలు తీసి ఏరేగా దాచినాను బాబూ. నిన్న పొద్దుట పెట్టెతీసి డబ్బు లెక్క పెట్టుకొని, గుండె బాదుకొంటూ, 'ఇందులో ఏభై రూపాయలు నువ్వుగాని తీశావా?' అని అడిగాడు. నేను తమాషాకి, 'లేదు. అందులో డబ్బున్న సంగతే నాకు తెలియదే!' అన్నాను. అంతే బాబూ, లోజల్లా దిగాలుగా తల పట్టుకు కూర్చున్నాడు. అన్నం నీరూ ముట్టలా! ఆడి అవస్థ చూసి నిజం చెప్పేద్దామనుకొన్నానుగాని, రాత్రి చెప్పచ్చులే అని ఊరుకొన్నాను. కాని సాయంత్రానికే మిగిలిన డబ్బు జేబులో వేసుకొని ఉడాయించాడు. ఇంతవరకూ జాడే లేదు."

అందరూ ఆలోచనలో పడ్డారు. లోజుకు ముప్పై

మంచికైనా, చెడుకైనా అయినా ఒక పేరంటూ వచ్చిన తరవాత దానికింద ఎన్నయినా, ఏమైనా కనుపించకుండా పోవడానికి అవకాశం ఉంది. పేరుమోసినవాడు పేద అయితే లోకం కోడై కూస్తుంది. ఎదురు నిలిచే ధైర్యం ఉన్నా ప్రయోజనం ఉండదు. అదే సంఘంలో ఘరానాగా బతికే వ్యక్తి అయితే కథ వేరుగా ఉంటుంది.

---

వలా కూలికి తికానాలేని సర్వాయికి మూడువందలు ఎలా వచ్చాయన్నదే అందరి హృదయాలలోనూ సమస్యగా ఘనీభవించింది.

అంతవరకు మౌనంగా కథంతా విన్న భూషయ్య, "ఇకనేం? తెలిసిపోయింది!" అంటూ కేకవేశాడు.

జగన్నాథం భూషయ్యవైపు ప్రశ్నార్థకంగా చూశాడు.

"పాపాయికూడా నిన్నటినుండి కనబడటంలేదు. చూస్తూంటే వీళ్ళిద్దరూ కలిసే పోయినట్లుంది" అన్నాడు భూషయ్య.

పాపాయి ఆ పాలెంలో ప్రతివారికీ పరిచయమైన వ్యక్తే. చిన్నపాపాయిలా అమాయకత్వం చిందే కళ్ళతో, అందంగా, చలాకీగా ఉండే కన్నెపిల్ల ఎవరి మనస్సునాకర్షించదు కనక.

ఆ మాటలు విన్న సీత రోదన మితిమించిపోయింది.

"ఛ! వాడింత దుర్మార్గుడనుకోలేదు. ఏం చేస్తాం? అంతా యుగధర్మం. ఊరుకో సీతా! నిన్నింత నిర్దాక్షిణ్యంగా వదిలి, దానితో లేచిపోయినవాడికోసం ఎందుకు విచారిస్తావు? వాడు లేకపోతే నీ భుక్తికి లోటు ఉన్నప్పుడు కదా నీ బాధ? అయినా పాపాయి కిదేం పిదపకాలమో! నిన్న మొన్నటివరకు కంటిముందు పాపాయిలా తిరిగింది; ఎంతకు తెగించింది! వాడందుకోసమే డబ్బు జత చేసుకొని ఉంటాడు" అన్నాడు జగన్నాథం, తప్పంతా యుగధర్మంకింద కట్టేస్తూ.

జగన్నాథం అనునయించే కొలది, సీత రోదన ప్రశమించింది. ఆ దుఃఖం హృదయపూర్వకమేనా అని సందేహించాడు పంతులు. అతడే ఆ ఊరిలో కల్లా కాస్త విద్యాగంధం కలిగినవాడు. అంతేకాదు. గజదొంగ చావుకీ, సర్వాయి పరారీకి ఏదో సంబంధమున్నదని అనుమానించి, తన మనస్సులోనే ఒక ఊహారూపాన్ని ఏర్పరుచుకొని, దానిని పల్లీయుల ముందు పెట్టాడు.

అదేమిటంటే —

"వారంరోజుల కిందటనే విడుదలయిన దొంగా, సర్వాయీ కలిసి ఒక దొంగతనం చేశారు. దాని ఫలితమే మూడువందల రూపాయలు. ఏ కారణంచేతనో దొంగ, సర్వాయిదగ్గరనే డబ్బు ఉంచమనీ, తనకవసరమైనప్పుడు ఇవ్వమనీ చెప్పాడు. కాని సర్వాయి దురాశతో ధనాన్నంతటినీ కాజెయ్యాలని పథకం వేసి, సీత తియ్యగా మిగిలిన డబ్బుతో మరొక ఊరికి పారిపోయాడు.

---

ఎ. శ్రీధర్

---

వారితో గుండాలచెరువు దగ్గర దొంగ అతనిని అటకాయించటంతో ఇద్దరికీ పోరాటం జరిగి ఉంటుంది. పోరాటంలో చనిపోయిన దొంగను చెరువులో పారేసి తన దారిని నిష్కంటకం చేసుకొని ఉంటాడు సర్వాయి."

"అయితే పంతులూ! నువ్వు చెప్పింది కూడా నిజంగానే ఉందిగానీ, సర్వాయి రూపాయలతోనేగాక, పాపాయితో కూడా ఎందుకు పారిపోవలసి వచ్చింది?" అన్న జగన్నాథం ప్రశ్నకు, తెల్లమొహం వెయ్యటమే పంతులువంతు అయింది.

• • •

గతించిన ఏడేళ్ళలోనూ జగన్నాథం రైలుస్టేషన్‌కు రావటం అదే మొదటిసారిగా చూచిన పోర్టర్ దాలయ్య, "బండికేనా బాబూ?" అని ప్రశ్నించాడు అపనమ్మకంతోనే.

"అవును."

"ఎక్కడికి బాబూ?"

"చిన్న పనుండి బయలుదేరాను పట్నానికి."

"ఏ పట్నానికి?" అని దాలయ్య అడగనూలేదు, జగన్నాథం చెప్పనూలేదు.

'ఈ స్టేషన్‌లో కూడా ఆగవలసి వచ్చింది కదా!' అనుకుని భారంగా నిట్టూర్చి, గట్టిగా కూతవేసి ఆగింది రైలుబండి. జగన్నాథం తోలుసంచీ దాలయ్య చేతికిచ్చి, బండిలో ఎక్కాడు. దాలయ్య అతి కష్టం మీద జగన్నాథాన్ని, సంచీని ఒక పెట్టెలో కూర్చి, "బాబూ!" అంటూ చూశాడు ఆశగా.

జగన్నాథం అదేదీ గమనించకుండా ప్రయాణికుల మధ్య తల దాచుకొన్నాడు.

రైలుబండి ఆలస్యాన్ని భరించలేనిదానిలా కదిలింది. కనీసం టీ డబ్బులన్నా దొరుకుతాయని ఆశించిన దాలయ్య నిరాశతో వెనుతిరిగాడు, 'ఏం చేస్తాం! యుగధర్మం! ఇకమీదెప్పుడూ తెలిసినవాళ్ళకి సాయం చెయ్యకూడదు' అనుకుంటూ.

జగన్నాథం కూర్చొన్న రైలు అతడు దిగవలసిన పట్నం చేరుకొంది. స్టేషన్‌లో దిగి పరిచయస్తులెవరైనా కనబడతారేమోనని చుట్టూ కలయజూశాడు.

దూరంగా ఒక పోర్టర్‌తో మాట్లాడుతూ నిల్చున్న సర్వాయి కనబడగానే, జగన్నాథం ఆశ్చర్యంతోనూ, కుతూహలంతోనూ గట్టిగా పిలిచాడు.

'తననీ పట్నంలో పిలిచేవారెవరా?' అని ఆశ్చర్యపోతూ సర్వాయి వెనుతిరిగి జగన్నాథాన్ని గుర్తించాడు.

ఇద్దరూ కలిసి ప్లాట్‌ఫారందాటి బయట పడ్డారు. జగన్నాథం ఆత్రాన్ని అణుచుకోలేక, "అయితే సర్వాయి ..." అన్నాడు.

అతని అంతర్యాన్ని అవగతం చేసుకొన్న సర్వాయి చిరునవ్వు నవ్వి, "నేనూ, పాపాయీ కలిసి ఒకేసారి మాయమవటం మీకు ఆశ్చర్యాన్ని కలగజేసింది కదూ?" అన్నాడు.

"అవును."

"నేను ఊరు విడిచిపెట్టే చివరి క్షణంవరకూ అలా చేద్దామనుకోలేదు, ఇప్పుడదంతా తలుచుకొంటే, 'ఆహా! దైవ ఘటన!' అనిపిస్తుంది."

"అసలు నీకు ఊరు విడిచిపెట్టవ అవసర

మే మొచ్చింది?"

"చెబుతా విను. దీనికంతటికీ మూలకారణం పోలయ్య."

"పోలయ్య ఎవరు?"

"వాడే. ఆ గజదొంగ. జైలునుంచి బయటపడినా వాడికా బుద్ధి పోలేదు. ఎవరినో దారిని పోయే వాళ్ళని దోచి మూడువందలు సంపాదించాడు. ఆ వైనం కాస్తా ఒక పోలీసు కంటపడింది. వాడు పోల య్యను తరుముకువచ్చాడు. పోలయ్య వాడి కంట్లో కారం కొట్టి, మన ఊరు చేరుకొని, తన దగ్గిర డబ్బుంటే ప్రమాదమని, ఒంటరిగా ఊరి బయట కూర్చొనిఉన్న నాకు ఇచ్చి దాచమనీ, ఒకటి రెండు రోజు లలో వచ్చి తీసుకుపోతాననీ, ఆ డబ్బు కాజెయ్యాలని పథకం వేస్తే ప్రాణాలమీద ఆశ వదులుకోవాలనీ హెచ్చరించాడు. అలా దాచిఇస్తే నాకేదో కొద్ది సహాయం కూడా చేస్తానన్నాడు. నేను మొదట అంగీకరించక పోయినా పోలయ్య బలవంతంమీద ఒప్పుకున్నాను......"

"తరవాత?" జగన్నాథం కుతూహలంతో ప్రశ్నిం చాడు.

"ఆ డబ్బు సందూకు పెట్టెలో దాచాను. అందు లోంచి ఎలా పోయాయో ఏభై రూపాయలు పోయాయి. దాన్ని చూసి నా గుండె దడదడ లాడింది. రేపో ఎల్లుండో పోలయ్య వచ్చి నా డబ్బు నాకియ్యమంటే ఏం చెయ్యాలి? ఒకవేళ వాడే నా భార్య కూలికి వెళ్ళి నప్పుడు వచ్చి రహస్యంగా ఏభై రూపాయలు కాజేశా డేమో అనిపించింది."

'కాదు. సీతే ఆ డబ్బు కాజేసింది' అని చెబుదా మనుకొని కూడా, మౌనం వహించాడు జగన్నాథం.

సర్వాయి క్షణం సేపు జగన్నాథం ముఖంవంక పరిశీలనగా చూసి, "అప్పటి నా పరిస్థితి ఎలా ఉంటుందో నువ్వే ఆలోచించు. పెట్టెలోని డబ్బు మూడువందలు కావాలంటే ఏభై రూపాయలు తెచ్చి భర్తీ చెయ్యాలి. రోజుకు ముప్పావలా కూలికి ఠికానాలేని నేను ఏభై రూపాయలు ఎలా సంపా దించగలను? ఆ డబ్బు తీసేసుకొని ఎవరికీ తెలియని చోటుకు పారిపోవాలనుకొన్నాను. ఆ నిర్ణయానికి ఎలా లోబడ్డానో తలుచుకొంటే నాకిప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తూ ఉంటుంది" అన్నాడు.

"మరి పాపాయి సంగతో?"

"అదే చెబుతున్నా! నేనా డబ్బుతో గుండాలచెరువు దాపుల్లోకి వచ్చేసరికి, సన్న సన్నగా ఏడుపు వినిపించింది, 'నన్ను వదిలెయ్యి మామా, నన్ను అన్యాయం చెయ్యకు. నువ్వు దర్జాగానే బతుకుతావు. కాని తరవాత నాకీ ఊరి లోనేకాదు, ఈ దేశంలో కూడా బతకటం దుర్భర మవుతుంది' అంటూ. నేను ఆశ్చర్యంతో ఆ వైపు చూశాను."

"ఏం జరిగింది?"

"పోలాయి చేతుల్లో పాపాయి నలిగిపోతూంది. ఆ దుర్మార్గుడి చెవులకి ఆమె దీనాలాపాలు విని పించడంలేదు. రాళ్ళే కరగవలసిన ఆమె విలాపానికి నా మనస్సు కరగకుండా ఉంటుందా! నేనింక ఆగలేక పోలాయి నాకన్నా బలాఢ్యుడైనా లెక్క చెయ్యక వాడితో దెబ్బలాటకి సిద్ధమయ్యాను. అలా చాలాసేపు ఒకరి నొకరు కుమ్ముకున్నాం. చివరికి సమయం చూసి పోలాయిని చెరువులోనికి తోసి వెయ్యటానికి సిద్ధ పడ్డాను. పోలాయి భయంకరంగా అరిచాడు. తనను చెరువులోనికి తోయవద్దని దీనంగా వేడుకొన్నాడు. చిన్నప్పుడు శాస్త్రులుగారు వాడికి జలగండం ఉందని చెప్పారట. అందుచేత నీరంటే తనకు భయ మని, ఈతకూడా రాదని మొరపెట్టాడు.

"నేనట్టి అవకాశాన్ని జారవిడవదలుచుకోలేదు. వాడు కాని బతికే ఉంటే, ఏనాటికైనా నాకు ప్రాణభంగం, పాపాయికి మానభంగం కాక తప్పదు. అందుచేత 'నీకు జలగండం ఉందని చెప్పిన శాస్త్రులెవరో కాని, నాకు మేలు చేశాడు' అంటూ వాడిని చెరువులోనికి తోసేశాను.

"దూరం నుండి అంతా గమనిస్తున్న పాపాయి, తానుకూడా చెరువులోనికి దూకటానికి ప్రయత్నిం చింది. నే నడ్డుపడబోతే, మానహీనమైన బతుకు బతకలేననీ, ఆ దుర్మార్గుడంటిన శరీరం తన కవసరం లేదనీ, తన నడ్డుకోవద్దనీ చెప్పింది.

"నేను పాపాయి పట్టుదలకి నిర్ఘాంతపోయాను. అట్టి వ్యక్తి చనిపోతుందంటే భయం వేసింది. ప్రాణత్యాగం పాపమని ఆమెకు నచ్చచెప్పాను.

"అంతా విని, 'ఈ సంగతి తెలిస్తే, నన్నెవరేలు కుంటారు మామా?' " అని ప్రశ్నించింది. ఒంటరి జీవితం గడపలేనన్నది.

"రాళ్ళు కరగవలసిన, మోళ్ళు చిగిరించవలసిన ఆ మాటలకు నేను చలించిపోయాను. పాపాయిని గట్టిగా హృదయానికి హత్తుకున్నాను, 'నేనుండగా నీకేం భయం లేదు' అంటూ.

"తరవాత మే మిద్దరం ఆ ఊరిలో ఉండడం ఇష్టం లేక ఈ పట్నం చేరుకొన్నాం."

"ఇప్పుడిక్కడ ఏం చేస్తున్నావు?" జగన్నాథం సర్వాయి ముఖంవంక నిశితంగా చూస్తూ ప్రశ్నించాడు.

"ఇక్కడ నాతోపాటు చిన్నప్పుడు చదువుకున్న మిల్లు యజమానిగారి అబ్బాయి ఉన్నాడు. అతని సహాయంతో ఇక్కడే ఫాక్టరీలో ఉద్యోగం దొరికింది. రోజుకు రెండు రూపాయలు ఇస్తారు."

జగన్నాథం రెండు నిమిషాలు మౌనం వహించి, "అంతా బాగానే ఉందిగాని, సర్వాయీ! సీతను వదిలి పెట్టడమే తెలివితక్కువ పని. ఇప్పుడు దానికే మార్గం చూపెడతావు?" అని అడిగాడు.

సర్వాయి పిడికిళ్ళు రెండూ అప్రయత్నంగానే మూసుకొన్నాయి. కళ్ళలో కెంపు జీరలు తాండవ మాడాయి. అతడు జగన్నాథంవంక తీవ్రంగా చూస్తూ, "సీతకేం లోటు జగన్నాథం! నువ్వున్నావుగా ఆమెను ప్రాణప్రదంగా చూసుకోటానికి?" అని గబగబా అడు గులు వేస్తూ సందు మలుపు తిరిగిపోయాడు.

మెరుపు కొట్టినట్లయింది జగన్నాథానికి. అతని కళ్ళు గిర్రున తిరగసాగాయి. తన ముందు మరొక జగన్నాథం నిల్చొని ఉన్నట్లుగా భ్రాంతి చెందాడు. "ఎవరు నువ్వు?" తీక్ష్ణంగా ప్రశ్నించాడు.

"నేనే నీ మనస్సును." మరో జగన్నాథం బదు లిచ్చాడు.

"చూశావా, సర్వాయి ఎంత మాటన్నాడో!" దీనంగా ధ్వనించింది అతని కంఠం.

"అందులో అబద్ధమేముంది?"

"నువ్వుకూడా అదే మాట అంటున్నావా?"

"అవునా మరి? నువ్వు నిరస్కరించిలో స్థిరపడ డానికి మూడవదీ, ముఖ్యమైనదీ అయిన కారణం సీత కాదా?"

"అవును." నిస్సంగా జవాబిచ్చాడు జగన్నాథం.

మరో జగన్నాథం వికటంగా నవ్వాడు. "హు! జగన్నాథం! అనాడు సర్వాయీ, పాపాయీ పరి



జలభారం

చిత్రం — కె. బ్రహ్మానందరావు (మద్రాసు-17)

లేచిపోయారంటే యుగధర్మం కింద జమకట్టి పోశన చేశావు. నీకూ, సీతకూ గల రహస్య సంబంధాన్ని ఏమని వ్యాఖ్యానిస్తావు? అదీ యుగధర్మమేనా?"

"నువ్వు పో! దూరంగా పో!" జగన్నాథం గట్టిగా అరిచాడు.

"ఏమిటో యుగధర్మం. అందరూ పాపాన్నేవారేగాని, కానీ ధర్మం చేసినవారెవరూ లేరు" అని గొణుగు కొంటూ అంతవరకు జగన్నాథం ముందు నిల్చొని ఉన్న ఒక బిచ్చగాడు ముందుకు కదిలాడు. ★